నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
గురువారం | ఏప్రిల్ 11, 2024 | www.navatelangana.com

పండుగ పూట విషాదం



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ రూరల్ మండలంలోని కోడూరు గ్రామంలో పండుగ పూట విషాద ఛాయలు అలుముకున్నాయి. దేవరకద్ర పోలీసుల వివరాల ప్రకారం కోడూరు గ్రామానికి చెందిన గణేష్ ,శివ అనే ఇద్దరు యువకులు. బుధవారం కోడూరు గ్రామంలో ఉగాది పండుగ మరుసటి రోజు హోలీ ఆడి మధ్యాహ్నం పూట ఈత కోసం దేవరకద్ర మండలం లక్ష్మిపల్లి గ్రామ శివారులోని బావి దగ్గరికి వేళ్లారు. ఈత రాని యువకుడు బావిలో దుకాడు. అతని రక్షించడానికి మరో యువకుడు కాపాడే ప్రయత్నంలో ఇద్దరు ప్రాణాలు పోగొట్టుకున్నారు. సాయంత్రం గ్రామంలో పండ్లు తిరగవలసిన వాటిని గ్రామ పెద్దలు వాయిదా వేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఉందాం

- కాంగ్రెస్ మండల నాయకులు విజయ్ కుమార్



నవ తెలంగాణ- మిడ్జిల్

రాజకీయాలకతీతంగా ఆపదల ఉన్న కుటుంబాలను ఆదుకుందామని కాంగ్రెస్ మండల నాయకులు విజయ్ కుమార్ అన్నారు. మండలంలోని వాడియాల గ్రామానికి చెందిన వడ్ల బిక్షపతి అనారోగ్యానికి గురై మృతి చెందడంతో వారి కుటుంబానికి 5000 రూపాయలను ఆర్థిక సాయం స్థానికులతో కలిసి అందజేశారు. వాడియాల గ్రామంలో ఎవరు చనిపోయిన అంత్యక్రియలకు ఐదు వేల ఆర్థిక సహాయం చేయడానికి గ్రామస్తులు విజయ్ కుమార్ సేవలను కొనియా డుతున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీనివాసులు, మాధారం మల్లయ్య, మడిగే యాదయ్య, బస్వరాజు, మంగలి రమేష్, గోరె, రామచంద్రయ్య ఈశ్వరయ్య పాల్గొన్నారు.

గిరిజన తండాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



నవ తెలంగాణ- మిడ్జిల్

గిరిజన తండాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని గిరిజనులు కూడా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లింబ్యా తాండలో ముత్యాలమ్మ పండుగలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ముత్యాలమ్మ ఆలయంలో గిరిజనులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా ఏర్పాటు చేసే సమావేశంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ, మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి భారీ మెజార్టీ గెలిపిస్తామన్న గిరిజనులు హామీ ఇచ్చారని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో రెండు ఎంపీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుస్తారని భీమా వ్యక్తం చేశారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్త పైన ఉందని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రవి నాయక్ స్వగృహంలో గిరిజనులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గౌస్ రబ్బాని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, మాదారం మాజీ సర్పంచ్ నిఖిల్ రెడ్డి, నాయకులు ప్రశాంత్ రెడ్డి, మల్లేష్ , ఏదుల శివ, గిరిజన నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బాలాజీనగర్ కాలనీలో సెల్ టవర్ వద్దు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ మున్సిపల్ పరిధిలోని బాలాజీనగర్ కాలని జనావాసాల మధ్య లో ఎట్టి పరిస్థితి లో కూడ అత్యంత శక్తివంతమైన రేడియేషన్ గల సెల్ టవర్ ను కొత్తగా (నిర్మించ) ఏర్పాటు చెయవద్దని కాలనీ వాసులు కోరారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బాలాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బాలరాజు మాట్లాడుతూ ఇక్కడ టీవీ టవర్ ఏర్పాటు చేస్తే ఈ కాలనీలో చిన్న పిల్లలపై, గర్భిణీలపై, వయోవృద్ధులపై రేడియేషన్ ప్రభావం తీవ్రంగా ఉంటుందని వారు తెలిపారు. కాలని ప్రజల తీర్మానం ను గౌరవించి, సెల్ టవర్ ఏర్పాటు కు ఇలాంటి అనుమతులు ఇవ్వకూడదని, మహబూబ్ నగర్ మున్సిపల్ కమీషనర్ కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి సుధీర్ కుమార్, కాలని నాయకులు అశోక్ బాబు, కొత్త హన్మంతు, వామన్ కుమార్, ఆలూరు చెన్నయ్య, మందడి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం



నవ తెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని పెద్దరేవెళ్లి గ్రామంలో బుధవారం వాలీబాల్ టోర్నమెంట్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి , రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి పురస్కరించుకొని బాలానగర్ మండలంలోని పెద్దరేవల్లి గ్రామంలో నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు , పలువురు, గ్రామ ప్రజలు క్రీడాకారులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు నిత్యావసర వస్తువులు అందజేత

నవతెలంగాణ -జడ్చర్ల

జడ్చర్ల మండలంలోని ఖానాపూర్ గ్రామంలో ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఖానాపూర్ గ్రామంలోని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఖానాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ వడ్ల గిరి ఏర్పాటు చేశారు.. ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన సందర్భంగా ఖానాపూర్ గ్రామంలో హిందూ ముస్లిం తేడా లేకుండా అందరూ కలిసి ఐక్యమత్యంగా ఉండాలని ఏలాంటి స్వార్థం లేకుండా ని స్వార్థంతో ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకుంటూ తాము అభివృద్ధి చెందుతూ గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలనీ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకున ముస్లిం సోదరులకు మసీదులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాకలి గిరి, వైస్ ప్రెసిడెంట్ మాన్క రాజు, పార్టీ నాయకులు మచ్చేందర్ ,శ్రీశైలం, మాన్కా శ్రీశైలం, షబ్బీర్ ముస్లిం సోదరులు కార్యకర్తలు పాల్గొన్నారు.



నీటి కోసం ఎదురుచూపులు

- కనీసం తాగడానికి అందని నీరు
- పట్టించుకోని పాలకులు

నవతెలంగాణ- పెంట్లవెల్లి

పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం గ్రామంలో గత మూడు రోజుల నుండి నీరు లేక జనాలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. ఒకవైపు రాష్ట్ర వ్యాప్తంగా పంటలు ఎండు ముఖం పడుతుంటే మరోవైపు కనీసం తాగడానికి నీరు కూడా అందడం లేదు. గత మూడు రోజులుగా మిషన్ భగీరథ నీరు అందగా జనాలు వాటర్ ట్యాంకర్ల దగ్గర అత్యధిక సంఖ్యలో చేరి నీటి కోసం తోపులాడుతున్నారు.





ఉగాది పండుగ సందర్భంగా ఈ నీటి యొక్క ఘోస. విపరీతంగా పెరిగింది. మల్లేశ్వరం గ్రామంలోనే కాకుండా మంచాలకట్ట ఎంగం పల్లి తండా మాధవస్వామి నగర్ గ్రామాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. గ్రామాల ప్రజలు గత బిఆర్ఎస్ పాలనలోని నీటి యొక్క సౌకర్యం బాగుండేదని ప్రస్తుతం మాత్రం నీరు అందగా ఎంతో ఇబ్బందిగా ఉందని వారు అంటున్నారు. ప్రభుత్వం యంత్రాంగం చొరవ చూపి ఈ నీటి యొక్క సమస్యను తక్షణమే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. పెంట్లవెల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షులు పోతుల వెంకటేశులు , ఎంపీటీసీ ఈశ్వరి నరసింహ, స్వాములు, రొడ్డ రవి తదితరులు చొరవ చూపి వాటర్ ట్యాంకర్ ద్వారా ప్రజలకు నీరు అందించారు. ఈ సందర్భంగా పోతుల వెంకటేశులు మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్న తమ వంతుగా సహకారం అందిస్తామన్నారు.

సమస్యను తక్షణమే పరిష్కరించాలి



గ్రామాలలో నీటి ఒక సమస్యను పూర్తిగా పరిష్కరించి తాగు నీటి విషయంలో ప్రజలకు ఎటు వంటి ఇబ్బంది కలగకుండా చూ డాలి. ఒకవైపు పంటలు ఎం డు ముఖం పట్టి రైతులు ఎంత గానో ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం తాగునీటి సమస్య యొక్క తీవ్రత పెరుగుతుంది. యొక్క సమస్యను తక్షణమే పరిష్కరించాలి.

ఈశ్వరి కుమారి నరసింహ
మల్లేశ్వరం గ్రామ ఎంపీటీసీ

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- ఎండిన పంటకు క్వింటాల్కు 500 బోనస్ ఇవ్వాలి
- ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి ,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ- హన్వాడ

భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్న సమయంలో రైతులు రాజులుగా ఉన్నారని ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని అమ్మటోని పల్లి గ్రామంలో రైతులు వేసిన ఎండిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ మాసంలో పంటల వద్దకు వాహనాలు పంపించి గతంలో ధాన్యం సేకరించే వాళ్ళమన్నారు. రైతులు వదిలేసిన పరిస్థితి ఉందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీరు అందించక వేల ఎకరాల్లో పంటలు ఎండయన్నారు. ఏ రైతులు కదిలించిన కన్నీరు పెట్టుకుంటున్నారని అన్నారు ఎప్పుడు ఇలాంటి పరిస్థితి లేదని పంటలు ఎండిపోతున్నాయన్నారు. కష్టమైందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికే ఇండ్ల వద్దకు నీటి వినియోగానికి ట్యాంకాలు కొంటున్నారని పొలాలు కాపాడుకునేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని రైతులు తీసుకొచ్చి పంటలు తడుపుకుంటున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదని మండిపడ్డారు రైతుబంధు పూర్తిస్థాయిలో రైతులకు అందలేదని బ్యాంకుకు వెళ్ళండి రెండు లక్షలు తెచ్చుకోండి అధికారంలోకి వచ్చిన వెంటనే మాఫీ చేస్తామని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట చెప్పారని విమర్శించారు. పంటలు ఎండిపోయి రైతుల ఆందోళన చెందుతున్నారు గతంలో సాగునీరు రైతుబంధుతో పంటలు బాగా పండి భూములకు ధరలు పెరిగాయని అన్నారు అని అన్నారు పంటలు చేతికి రాక అప్పులు విరిగి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితి నెలకొందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ గంటలకు 500 బోనస్ అదనంగా ఇస్తామని చెప్పిన మాట నిలబెట్టుకోవాలన్నారు. సేకరించి ఎకరాకు 25 వేల ఆర్థిక సహాయం అందించాలని అన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం



పై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మున్సిపల్ స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. రైతుల సంక్షేమ మరిచిన కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులు పార్లమెంట్ ఎన్నికల్లో గ్రామాలకు వస్తున్నారని వారిని నిలదీయాలన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో స్థానిక అభ్యర్థి అయిన మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. పంట పరిశీలనలో ఎంపీపీ బాలరాజ్ సీనియర్ నాయకులు కరుణాకర్ గౌడ్ రమణారెడ్డి కొండ లక్ష్మయ్య వడ్ల శేఖర్ బసిరెడ్డి వెంకటేష్ చిన్నయ్య కృష్ణయ్య గౌడ్ నరేందర్ చిన్నయ్య టంకర రాజు నాగన్న జంబలయ్య మాజీ సర్పంచులు ఎంపిటిసిలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

ఉపాధి కూలీ మృతి..



నవ తెలంగాణ- వెల్దండ

బొల్లం పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చల్లపల్లి గ్రమానికి చెందిన కొమ్ము దశరథం (55) మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే.. దశరథం రోజు మాదిరిగానే గ్రామంలో జరుగుతున్న ఉపాధి కూలీపరులకు వెళ్లి పని చేస్తుండగా ఎండ వేడిమి తట్టుకోలేక ఆకస్మాత్తుగా కుప్పకూలిపోయాడు. తోటి కూలీలు వెంటనే స్పందించి వెల్దండ సమీపంలోని యెన్నం ఆసుపత్రి కి తరలించారు. దశరథం ను వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారం తెలుసుకున్న ఉపాధి ఏపిఓ ఈశ్వర్ జి, సిబ్బంది ఆసుపత్రికి వెళ్లి దశరథం మృతి పై పరిశీలించారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శ

నవ తెలంగాణ -హన్వాడ

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ బాలయ్య కుమారుడు కొండా వెంకటేష్ అనారోగ్యంతో ఇటీవల మరణించాడు.నేడు దశదిన కర్మ సందర్భంగా జాతీయ ఉపాధ్యక్షురాలు పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణమ్మ వెంకటేష్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఓదార్పు భరోసా కల్పించారు ధైర్యంగా ఉండాలని సూచించారు.ఆమె వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజ రెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షుడు డాక్టర్ వెంకటయ్య నాయకులు పాల్గొన్నారు

టిఆర్ఎస్ఎం పీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి
మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ పరామర్శ

టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొండ బాలాజీ కుమారుడు కొండ వెంకటేష్ అనారోగ్యంతో మృతి చెందిన దశదినకర్మలో కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజ్ రమణారెడ్డి నరేందర్ కృష్ణయ్య గౌడ్ కరుణాకర్ గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు తూఫాలను పంపిణీ



నవతెలంగాణ -రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలోని ప్రతి గ్రామపంచాయతీలో గల ముస్లిం సోదరులకు బుధవారం రంజాన్ పండుగను పురస్కరించుకుని తోఫాలను.. పలువురు నాయకులు, తన యువసేన సభ్యుల ద్వారా ప్రతి గ్రామాలలో ఒకేసారి ఒకే సమయంలో అందజేశారు. అలాగే ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి హనుమగళ్ల నరసింహులు, టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు యాదగిరి, ఉపసర్పంచ్ అల్లే శ్రీను, కో ఆప్షన్ నెంబర్ అల్తాఫ్ బి ఆర్ ఎస్ నాయకులు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : రంజాన్ మాసం పురస్కరించుకొని రాజాపూర్ మండల ంలోని చొక్కంపేట్ గ్రామంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు తన స్వంత ఖర్చులతో ముస్లిం సోదర సోదరిమణులకు రంజాన్ పండుగకు తోపాలను బుధవారంపంపిణీ చేసిన జడ్చర్ల టిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి ఈ సందర్భంగా అభిమన్యు రెడ్డి మాట్లాడుతూ రాజాపూర్ మండల పరిధిలోని పలు గ్రామాలలో ముస్లిం సోదరులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. పేదరికానికి కులం, మతం లేవని పేర్కొన్నారు. పేదలకు సేవ చేయడంలోనే ఆత్మసంతృప్తి దొరుకుతుందని తెలిపారు. తదనంతరం ముస్లిం సోదర, సోదరీమణులకు అభిమన్యు రెడ్డి ముందస్తుగా రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంచాల కృష్ణయ్య, ఉప సర్పంచ్ బోయ నిలమ్మ, వార్డుమేంబెర్స్ వన్నె రాజు, మంచాల నర్సింహులు, మంచాల జ్యోతి, బోయ రాజు, బత్తుల యాదయ్య గౌడ్, కో ఆప్షన్ మెంబెర్స్అజమోద్దీన్, టిఆర్ఎస్. పార్టీ గ్రామ అధ్యక్షులు యాదయ్య, ఉపాధ్యక్షులు అజీమ్, యూత్ వింగ్ గ్రామ అధ్యక్షులు బోయ రాజు, ఉపాధ్యక్షులు ప్రేమ్ కూమార్, మంచాల మల్లేష్, ఫక్రు, మైన, వీర స్వామి, కృష్ణ, సురేష్, హైమత్, రాకేష్, అభిమన్యు యువసేన నాయకులు, ముస్లిం సోదరి సోదరమణులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఎక్సైజ్ అధికారుల దాడులు..

అధికారులపై దాడికి యత్నించిన గిరిజనులు..



నవతెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని రావి చెట్టుబాయి తండా, పోతేపల్లి గ్రామ శివారులో సోమవారం రాత్రి ఎక్సైజ్ అధికారులు నిర్వహిస్తుండగా ఎక్సైజ్ అధికారులపై గిరిజనులు దాడులకు యత్నించిన సంఘటన చోటుచేసుకున్నది. ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వెల్దండ మండలం రావిచెట్టు బావి తండాకు చెందిన వాంకుడోతు మోహన్ అనే వ్యక్తి నల్ల బెల్లం పట్టిక సరఫరా చేసినట్లు పక్క సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు సీఐ పేర్కొన్నారు. నాటుసారా స్థావరాల పై దాడులకు పాల్పడి 18 బస్తాలలో 540 కేజీల నల్లబెల్లం, ఒకటి బస్తా పట్టిక స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. అలాగే రావిచెట్టు బావితండాలో మరోచోట సోదాలు నిర్వహిస్తుండగా తండాకు చెందిన మోహన్ , శ్రీనులు చేసి సిబ్బందిపై దాడికి యత్నించి ఇబ్బంది వాహనాలను ధ్వంసం చేసినట్లు సీఐ పేర్కొన్నారు. సిబ్బందిపై దాడికి పాల్పడిన నిందితులపై వెల్దండ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సిఐ వివరించారు.

ఇఫ్తార్ విందులో మంత్రి జూపల్లి

నవ తెలంగాణ- కోడేరు.

మండల కేంద్రంలో బుధవారం ఎక్సైజ్ అండ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు నిర్వహించారు. ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్రావు, మండల కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం, నయీమ్, ఉస్మాన్, ప్రవీణ్ రావు, చలపతిరావు, జగదీశ్వరరావు, మాజీ ఎంపీటీసీ శ్రీను, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయాలి

నవ తెలంగాణ -మిడ్జిల్

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్న హామీలు రెండు లక్షల రైతు రుణమాఫీ, ప్రతి మహిళకు 2500 రూపాయలు 4000 రూపాయలు పెన్షన్లు , ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను ఓట్లు ఎలా అడుగుతారని బీజేపీ మండల ఇంచార్జ్ ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావాలంటే పాలమూరులో డీకే అరుణను భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించాలని తెలిపారు. కేంద్ర తీసుకొచ్చిన పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కార్యకర్తల పైన ఉందని తెలిపారు. అనంతరం అయ్యవారిపల్లి మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, రైతులు మండల ఇన్చార్జి ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి సమక్షంలో పెద్ద సంఖ్యలో బిజెపి పార్టీలో చేరారు. వారికి బీజేపీ జిల్లా ప్రధాన



కార్యదర్శి ఎస్ రాజేశ్వర్ కండువా కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి మోడీ కావాలి పాలమూరుకు డీకే అరుణమ్మ కావాలి అనే నినాదంతో భారీ మెజార్టీతో మా గ్రామంలో ఓట్లు వేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి బీజేపీ మండల అధ్యక్షులు కావలి నరేందర్, బీజేపీ మండల కోర్ కమిటీ మెంబర్ మామిడివాడ భాస్కర్ బీజేపీ సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి వెంకట్ రెడ్డి బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ బిజెపి బూత్ అధ్యక్షులు భీమయ్య గారు పార్టీల చేరిన వారిలో గొల్ల రామచంద్ర, గొర్ల రాములు, ఎడ్ల గోపాలు, గొర్ల మల్లయ్య, గాజుల చెన్నయ్య, తైదబుడ్డి జంగయ్య, శ్రీకాంత్, గ రాములు, గగ్గలపల్లి శ్రీనివాస్, బాస్పల్లి ఆంజనేయులు, వాడియాల్ గుమ్మడయ్య, సప్పిడి రాములు, సప్పిడి శేఖర్, కొరుపల్లి రామకృష్ణ, కురుపల్లి పెద్ద ఆంజనేయులు కొరుపల్లి నారాయణ, కొర్రపల్లి పెద్ద వెంకటయ్య, గొల్ల ఆంజనేయులు, వెల్జాల బాలప్ప, వెల్జాల రమేష్ వెల్జాల శివుడు, చాకలి జంగయ్య, చాకలి రాజు, గొర్ల లక్ష్మయ్య గొర్ల మల్లయ్య, గొర్ల కృష్ణయ్య, కటికే నాగేశ్వర్, వడ్ల బ్రహ్మం, గుడిసె కృష్ణయ్య, కుమ్మరి వెంకటయ్య, కుమ్మరి సూరయ్య, కొరపల్లి కృష్ణయ్య, పుట్టశంకరయ్య, చల్ల బాలస్వామి, కటికే పాండవులు, కటికే నర్సోజి, కటికే బాలాజీ, పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మంత్రి జూపల్లికి సీపీఐ(ఎం) వినతి



వీపనగండ్ల : మండల కేంద్రంలో నెలకొన్న సమస్యలను, మండలంలో కొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వీపనగండ్ల సీపీఐ(ఎం)గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) గ్రామ నాయకులు సిహెచ్ వెంకటయ్య, ఆశన్న మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్ నియమించి అంబులెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో టీచర్ల కొరత నెలకొన్నదని పోస్టులను భర్తీ చేసి సరైన బోధన అందించాలన్నారు. రోడ్లపై మురుగునీరు చేరకుండా డ్రైనేజీలు సిసి రోడ్స్, నిర్మించాలన్నారు.మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. మండల కేంద్రానికి వివిధ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు .మండల కేంద్రంలో గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలన్నారు. గోవర్ధనగిరి గ్రామం దగ్గర బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేసి బసౌకర్యం కల్పించాలన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ - పెబ్బేరు

రంజాన్ పండుగను పురస్కరించుకొని పెబ్బేరు లో మైనార్టీలకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రావుల చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యములో పెబ్బేరు మజీద్ నందు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులతో కలసి ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రావుల మౌజాంలను,ఇమామ్ ను ఘనంగా సన్మానించారు.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ క్రమశిక్షణ, ధార్మికత,దాతృత్వాన్నికి ప్రతీక అని అన్నారు.ప్రజలంతా సుఖసంతోషాలతో, సోదరభావంతో ఉండాలని ముస్లిం సోదరులు దీక్ష చేస్తారని వారికి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు జరగడానికి మీడియా పాత్ర కీలకం



నవతెలంగాణ - వనపర్తి రూరల్

పార్లమెంట్ ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా నిర్వహించడంలో మీడియా పాత్ర చాలా కీలకమైందని జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసీ హాల్లో జర్నలిస్టులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఎన్నికల్లో మీడియా పాత్ర గురించి వర్క్ షాపు నిర్వహించారు.ఈ సందర్భంగా డీపీఆర్వో సీతారాం మాట్లాడుతూ ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా నిర్వహించడంలో మీడియా పాత్ర చాలా కీలకమైందని, జర్నలిస్టులందరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎవరైనా నియమావళి ఉల్లంఘిస్తే వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాల్సిన కీలక బాధ్యత మీడియాపై ఉంది అన్నారు. ఎన్నికల్లో మీడియా ప్రతినిధులు ఎలాంటి వార్తలు రాయాలనే దానిపై కీలక సూచనలు చేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు దృష్టికి వస్తే సీవిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. అదేవిధంగా ఎన్నికల్లో విధులు నిర్వర్తించే ఎఫ్ఎస్టీ, ఎస్ ఎస్ టీ సహా ఇతర టీంల విధి విధానాల గురించి కూడా జర్నలిస్టులకు సవివరంగా తెలియజేశారు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రచారం కోసం పత్రికల్లో ఇచ్చే ప్రకటనలపై మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) నిఘా పెడుతోందని తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషియల్ మీడియాల్లో వెలువరించే ప్రతి పెయిడ్ న్యూస్‌ను కమిటీ పరిశీలిస్తుంది అని తెలిపారు. అంతే కాక ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలకు సర్టిఫికేషన్ (ధ్రువీకరణ) జారీ చేసే ప్రక్రియనూ ఈ కమిటీ నిర్వర్తిస్తుందని, దరఖాస్తు చేసుకున్న 48 గంటల్లోపు ఆయా ప్రటకనలకు సర్టిఫికేషన్ ఇస్తుందని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థులకు సంబంధించి వెలువరింటే కథనాల్లో పెయిడ్ న్యూస్‌ను కమిటీ సభ్యులు గుర్తించడం జరుగుతుందని తెలిపారు.సమావేశానికి ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, తదితరులు హాజరయ్యారు.

వడ గాలుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి

తాగు నీటి సమస్యలు, వడదెబ్బ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సమస్యలపై ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టరు అన్నారు ఐడీఓసీ సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సముదాయం లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో తాగునీటి సమస్యలు, వడదెబ్బ, సహా పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో వడగాలుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలకు వడగాలుల విషయంలో అవగాహన కల్పించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఏప్రిల్, మే నెలల్లో ఎండ తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున జిల్లాలో ఏ ఒక్కరూ వడదెబ్బకు గురి కాకుండా కార్యాచరణ చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. అన్ని ప్రాథమిక కేంద్రాల్లో వడదెబ్బకు వెంటనే చికిత్స అందించే విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి ఆశ కార్యకర్త వద్ద అవసరమైన మేరకు ఒ ఆర్.ఎస్ ప్యాకెట్లు ఉండాలని అవసరమైన వారికి వెంటనే ఇచ్చేవిధంగా చూడాలన్నారు. వడదెబ్బ, కొనుగోలు కేంద్రాలు, తాగు నీటి తదితర సమస్యల పై ఫిర్యాదుల కొరకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలియజేశారు. ఏమైనా సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ నెంబర్ 08545-220353, 220351 కు ఫోన్ చేసి తెలియజేసి సద్వినియోగ పరచుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, జడ్పీ సీఈఓ యాదయ్య, డీఎంహెచ్ వో జయచంద్ర మోహన్, ఇతర జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేచింతలో క్రికెట్ పోటీలు



నవ తెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని రేచింతల గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా గ్రామ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్ పి ఎల్ 6 ,క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీలలో మొదటి బహుమతిగా 15,016 రూపాయలు, ఎస్ఎస్ ఈగల్ టీం గెలుపొందినది.దీనికి కెప్టెన్ గా బైరి శేఖర్ వ్యవహరించారు. బహుమతి దాత, కీర్తిశేషులు గొల్ల రమేష్ పేరు పైన అతని తండ్రి గొల్ల చిన్న కొల్లంపల్లి సమకూర్చారు .అదే విధంగా రెండో బహుమతి వరుణ్ వార్ టీం గెలుపొందడం జరిగింది. ఇట్టి టీంకు కెప్టెన్ గా మన్యం రాజు వ్య వహరించారు. రెండో బహుమతిగా 10,000 రూపాయలను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం యాదయ్య యాదయ్య సమకూర్చారు. గెలుపొందిన టీమ్ లకు బుధవారం సాయంత్రం బహుమతి ప్రధానోత్సవం జరిగింది. ఇటి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ మాజీ సర్పంచ్ సరోజ రాఘవేందర్ బహుమతి ప్రధానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ క్రీడాకారులు ,తదితరులు పాల్గొన్నారు.

కరెంటు పోల్ను ఢీకొన్న బైకు వ్యక్తి మృతి

నవతెలంగాణ - పెబ్బేరు



పెబ్బేరు మండల కేంద్ర సమీపంలోని మిట్ట ఆంజనేయుని ఆలయం దగ్గర వనపర్తి రహదారిపై కరెంటు పోల్ నీ ఢీకొని మోటార్ సైకిల్ పై వెళ్తున్న వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. పులికల్ గ్రామం ఐజ మండలం కు చెందిన ఈరన్న పెద్ద కుమారుడు తెలుగు చంద్రశేఖర్ 29 సంవత్సరాలు అనే వ్యక్తి మంగళవారం సాయంత్రం పులికల్ గ్రామం నుంచి వనపర్తిలో మిత్రుని ఫంక్షన్ ఉన్నందున వనపర్తికి బయలుదేరి ఫంక్షన్ ముగించుకొని తిరిగి వస్తున్న క్రమంలో పెబ్బేరు సమీపం లో అదుపుతప్పి కరెంటు పోలుకు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడు వెంకటేష్ తండ్రి ఈరన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు అయితే తెలిపారు.

బాధిత కుటుంబన్ని పరామర్శ



నవతెలంగాణ - ఆత్మకూరు

అమర చింత మండల కేంద్రంలో పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు అక్కల నరసింహులు గౌడ్ గారి మాతృమూర్తి అక్కల వెంకటేశ్వరమ్మ గారు అనారోగ్య కారణాలవల్ల చనిపోవడం జరిగింది .ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి బుధవారం సాయంత్రం వారి కుటుంబాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా అక్కల వెంకటేశ్వరమ్మ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ధైర్యంగా ఉండాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రాజేందర్ సింగ్, అబ్రహం, ఎస్ సి సెల్ నాయకులు రాజేందర్, చిన్న బాలరాజు, కౌన్సిలర్ రాజ్ కుమార్,పాల్గొన్నారు .

పోలీసుల వాహనాల తనిఖీలు



నవతెలంగాణ - పెబ్బేరు

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పెబ్బేరు రంగాపూర్ బైపాస్ సమీపంలో ఏర్పాటు చేసిన పోలీసుల తనిఖీ కేంద్రం వద్ద మూడు లక్షల నగదు సీజ్ చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం వాహనాల తనిఖీ చేస్తుండగా కే రంజిత్ కుమార్ కన్మనూర్ గ్రామం మరికల్ మండలం చెందిన వ్యక్తి ౕం 06 టట% 0504 నెంబర్ గల ఎలాంటి ఆధారాలు లేకుండా మూడు లక్షల నగదు తరలిస్తుండగా పోలీసులు నగదును సీజ్ చేసినట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కోడు అమల్లో ఉన్నందున 50 వేలకు మించి ఇలాంటి ఆధారాలు లేకుండా నగదును తరలిస్తే సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

బీఆర్ఎస్ నుంచి ఇద్దరు కౌన్సిలర్ సస్పెన్షన్

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి లో మూడో వార్డు కౌన్సిలర్ సమ్మద్, 16 వార్డు కౌన్సిలర్ పద్మ శేఖర్లను బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు పట్టణ అధ్యక్షుడు రమేష్ గౌడ్ తెలిపారు. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించినందుకు తొలగించడం జరిగిందని ఇటీవలే పద్మ శేఖర్ పార్టీకి రాజీనామా చేశారని ఆ రాజీనామాలు ఆమోదించడం జరిగిందని వారు తెలిపారు.

వ్యవసాయ బావిలో మంగు మియా చేపలభ్యం

వీపనగండ్ల: మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామానికి చెందిన మదగం విక్రమ్ వ్యవసాయ బావిలో సుమారు 10 కేజీల మంగు మియా చేప లభ్యమైనట్లు గ్రామస్తులు తెలిపారు సుమారు ఐదు ఫీట్ల పొడవు ఉన్న ఈ చేప లో ఎక్కువగా కొవ్వు పదార్థంతో కలిగి ఉంటుందని గ్రామస్తులు పేర్కొన్నారు వ్యవసాయ బావిలో పూర్తిగా నీళ్లు అయిపోయిన తర్వాత చేపలు పట్టినప్పుడు ఈ చేప దొరికిందని విక్రం తెలిపారు

ఎంపీ ఎన్నికల్లో లబ్ధి పొందడానికే ప్రతిపక్షాలు రాద్ధాంతం

- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



నవ తెలంగాణ - వీపనగండ్ల

పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ప్రతిపక్ష పార్టీల నాయకులు రాద్ధాంతం చేస్తున్నాయని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండల పరిధిలోని గోపాల్ దీన్నె రిజర్వాయర్, త్రాగునీరు పంపింగ్ మోటార్లను, రిజర్వాయర్ లో ఉన్న నీటి సామర్థ్యాన్ని బుధవారం రోజు మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ వీపనగండ్ల, చిన్నంబావి, పానగల్ మండలాల్లోని 38 గ్రామాలకు త్రాగునీరు అందించేందుకు తీసుకోవలసిన చర్యలపై సంబంధిత శాఖ అధికారులతో ఆయన మాట్లాడారు . గత సంవత్సరం వర్షాలు సరిగా కురువకపోవడం, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నీటి వృధా చేసిందని, కృష్ణా నదిలో రాయలసీమ ఎత్తిపోతల పథకానికి నీళ్లు తరలించకపోయారని, విద్యుత్ అవసరాల కంటూ వీటిని వృధా చేశారని అన్నారు. తాగునీటి అవసరాల కోసం జూరాల ప్రాజెక్టుకు 5 టీఎంసీల నీటిని కర్ణాటక ప్రభుత్వం ద్వారా నీటిని విడుదల చేయించడానికి ముఖ్యమంత్రి కోరడం జరిగిందన్నారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టులో 0.4 టీఎంసీల మాత్రమే నిల్వ ఉన్నందున గోపాల్దిన్నె రిజర్వాయర్ 0.1 టిఎంసి నీటిని వినియోగించుకొని తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వారం రోజుల తర్వాత జూరాల ప్రాజెక్టు నుంచి గోపాల్ దిన్నె రిజర్వాయర్కు వారం రోజుల తర్వాత మరో మారు నీటి విడుదల చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. గోపాల్ దిన్నె రిజర్వాయర్లో 50 హెచ్ పి మోటార్ సహాయంతో సాగు గునీటి కోసం కోసం ఓ మాజీ మంత్రి బంధువు అక్రమంగా పైప్లైన్ వేసి నీటిని తీసుకువెళ్లడం జరుగుతుందని, మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి గ్రామాల ప్రజలు తీసుకొచ్చారు. మంత్రి మాట్లాడుతూ అనుమతి లేకుండా వేసిన మోటార్లను తొలగించాలని, వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు ఫోన్లో మాట్లాడి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం వేసవికాలంలో కూడా గృహాలకు పరిశ్రమలకు ఇబ్బందులు లేకుండా విద్యుత్తును అందిస్తున్నామని ప్రతిపక్ష పార్టీల నాయకులు పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందడానికి సాగు, త్రాగునీటి విషయంలో రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. గోపాల్దిన్నె రిజర్వాయర్ పంపింగ్ మోటార్లకు నీరు అందే ఎందుకు అదనపు మోటార్లను ఏర్పాటుచేసి నీరు అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్ర రెడ్డి పానగల్ సింగల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్, మాజీ సర్పంచులు బీచుపల్లి యాదవ్ , రంజిత్ కుమార్, తిరుపతయ్య, గంగిరెడ్డి కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి , బస్వరాజ్ గౌడ్, రవీందర్ రెడ్డి, భరత్ రెడ్డి, కావలి మహేష్ నాయుడు, వైయస్ వెంకటయ్య, గోపి, వెంకట రాజయ్య, నరసింహకుమ్మరి వెంకటస్వామి, కురుమయ్య రాజు, తదితరులు పాల్గొన్నారు

తాగు నీరు సమస్యలేకుండ చేస్తా : మంత్రి



నవ తెలంగాణ - చిన్నంబావి

మండల కేంద్రంలో బుధవారం మండల పరిధిలోని పలు గ్రామాలలో నెలకొన్న తాగు నీటి సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి జూపల్లి కృష్ణారావు విలేకరులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామాలలో తాగునీటి సమస్య ఉధృతంగా ఉంది నేటి సమస్యను తీర్చడానికి చేస్తున్నామని ఆయన అన్నారు.గ్రామ అధికారులకు మండల అధికారులకు గ్రామాలలో నల్లాలను ఓపెన్గా వదిలిపెట్టే వాళ్లను కానీ మోటర్ పెట్టే వాళ్లను కానీ అదుపు చేయాలని లేని సమక్షంలో పైన విధించాలని ఆదేశించారు అలాగైతే తాగునీటిని మనం సద్వినియోగం చేసుకుంటామని ఆయన అన్నారుఉమ్మడి వీపనగండ్ల మండలంలోని గోపాల్ దీన్నె రిజర్వాయర్ సందర్శించి జాలశయ నీటి మట్టం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం చిన్నంబావి మండల కేంద్రంలోని చౌరస్తాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మండలంలో పలు గ్రామాలలో తలెత్తిన తాగు నీటి సమస్యలను ఆదిగమిస్తామని,మీషన్ భగీరథ ఉన్నత అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ తో మంత్రి ఫోన్లో మాట్లాడి తాగు నీటి సమస్యలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచిస్తూ,గ్రామాల్లో డిమాండ్ కు తగ్గ నీటిని సరఫరా చేయాలని ఆదేశిస్తూ మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ లేకుండా చూడాలని గ్రామాలలో ఉన్న బోర్లను, బోరు బావుల మోటార్లు రిపేరు చేయించాలని గ్రామల్లో ఉన్న త్రాగు నీటి వనరులను అన్నింటిని వాడుకలోకి తీసుకురావాలని,సురక్షితమైన నీటిని ప్రజలకు అందించేందుకు అన్ని శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పని చేసి వేసవి కాలంలో తాగు నీటి సమస్యలు రాకుండా తాగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ప్రజలు కూడా నీటిని పొదుపుగా వాడుకోలని మంత్రి తెలిపారు. మంత్రి స్వగ్రామం పెద్దదగడలో ఉగాది పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన వృషభ రాజుల బండలాగు పోటీలను ప్రారంభించి గ్రామంలో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యంతో ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్,మండల సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి,బిచూపల్లి యాదవ్, సురేందర్ సింగ్,రంజిత్ కుమార్,వెంకటేష్,తదితరులు పాలోన్నారు.

తాగునీటి సమస్యను పూర్తిస్థాయిలో నివారించాలి



నవతెలంగాణ - వనపర్తి రూరల్

జిల్లాలోని గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి ఎద్దడిని పూర్తి స్థాయిలో నివారించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. అంతరాయం లేకుండా ప్రజలకు తానీరు అందించాలని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సదుపాయాలు, అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, వడ దెబ్బ సమస్యలపై బుధవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

తాగు నీటి సరఫరా పై ఏవైనా వ్యతిరేక వార్తలు గానీ, ఫిర్యాదులు గానీ వస్తే సత్వరం వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి తాగు నీటి సమస్యలు ఏమున్నాయో ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కారం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం లో భాగంగా పాఠశాలల్లో మెయింటనెన్స్ పనులు కనీస మౌలిక సదుపాయల కల్పన నాణ్యత తో, సకాలంలో పూర్తి చేయాలని అయనఆదేశించారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో టెల్ ఎండ్ వరకు సమానంగా, అంతరాయము లేకుండా నీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నీటి సమస్యలు అధికంగా ఉన్నా చోట ప్రత్యామ్నాయ మార్గంలో మంచినీటి సరఫరా అయ్యే విధంగా ప్రణాళికలు ఉండాలని ఆదేశించారు. రబీ సీజన్ కి సంబంధించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అదేశించారు. గన్నీ బ్యాగులు, టార్పాలిన్ల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులకు సంబంధించి జిల్లాలో మొత్తం 518 పాఠశాలల్లో మైంటెనెన్స్ పనులు కనీస మౌలిక సదుపాయల కల్పన చేసేందుకు తీసుకోవడం జరిగింది అని తెలిపారు. మొత్తం 536 ఏఏపీసీ కమిటీ లు ఏర్పాటు చేసి, 470 వాటికి బ్యాంకు ఖాతాలు తెరిచామని చెప్పారు. 94 పాఠశాలల్లో మెయింటనెన్స్ పనుల అంచనా పూర్తి చేశామని తెలిపారు. 3-4 రోజుల్లో అన్నిటి అంచనా పూర్తి చేయాలని పీఆర్ ఇంజనీరింగ్ అధికారులను. ఇప్పటికే సంబంధిత అధికారులందరికి వర్క్ షాప్ కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. వేసవి నేపథ్యంలో వడగాలుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు వడగాలుల విషయంలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని వైద్య ఆరోగ్య కేంద్రాల్లో, ఆశాల వద్ద ఓఆర్ఎస్ నిల్వలు ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, జడ్పీ సీఈఓ యాదయ్య జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం



వనపర్తి రూరల్ : వనపర్తి మండలం నాగవరం తండా-రాజపేట మధ్య కారు . సైకిల్ మోటర్ ఢీ. కొన్న ప్రమాదంలో ఇద్దరు యువకులు. అక్కడికక్కడే మరణించారు.సుమారు నాలు గున్నర గంటల.ప్రాంతంలో ఈ సంఘటన జరిగిందని వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి తెలిపారు. మహబూబ్నగర్ జిల్లా ధర్మపురంకు చెందిన వెంకటేష్, జడ్చర్ల ప్రాంతానికి చెందిన రవికుమార్ వనపర్తి నుంచి సైకిల్ మోటార్‌పై కొత్తకోట వెళుతుండగా కొత్తకోట వైపు నుంచి వస్తున్న కారు మార్గ మధ్యంలో సైకిల్ మోటార్లు ఢీ కొట్టింది.సైకిల్ మోటార్‌పై ఉన్న ఇద్దరు అక్కడి కక్కడే మరణించారు. మృతదేహాలను వనపర్తి ఆసుపత్రికి తరలించారు. వనపర్తి సిఐ నాగభూషణరావు సంఘటన స్థలాన్ని కి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తామని ఎస్సై జలంధర్ రెడ్డి తెలిపారు

ముస్లిం సోదరులకు రంజాన్ తొఫా పంపిణి

పెబ్బేరు:పెబ్బేరు పురపాలక కేంద్రం ముస్లిం సోదరుల పవిత్ర మాసం అయినటువంటి రంజాన్ పండుగ ను పురస్కరించుకుని ముస్లిం సోదరులు వంద మంది (100) కుటుంబాలకు రంజాన్ తొఫాలను మాజీ మార్కెట్ చైర్మన్ బుచ్చారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు గౌని కోదండరామిరెడ్డి లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గౌని బుచ్చారెడ్డి మాట్లాడుతు గత తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందించింది అన్నారు.షాధిముబారక్, షాధి ఖాన, ముస్లిం యువకులు పై చదువుల కొరకు విదేశాలకు వెళ్లితే ఓవర్సీస్ స్కాలర్ షిప్, ఇలా ఎన్నో పథకాలు చేరువ చేసిన ఘనత కేసీఆర్ ది అన్నారు.నియోజకవర్గ ముస్లిం సోదరులకు మాజీ మంత్రి సింగి రెడ్డి నీరంజన్ రెడ్డి సహాయ సహకారాలు ఎళ్ల వేళలా ఉంటాయని అన్నారు.



పెబ్బేరులో అర్ధరాత్రి దొంగల హాల్ చల్



పెబ్బేరు :పెబ్బేరు పురపాలక కేంద్రంలో మంగళవారం అర్ధరాత్రి దొంగలు హల్ చల్ చేశారు.ఒకేసారి 9 దుకాణాల్లో చోరీలకు పాల్పడ్డారు. బాధితులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెబ్బేరు బస్టాండుకు ఎదురుగా ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్‌లోని దుకాణాలలో మంగళవారం అర్ధ రాత్రి ఒంటి గంట నుంచి 2 గంటల మధ్య ఆగం తకులు చోరీలకు పాల్పడ్డారు.3 కిరాణాలు, దొడ్ల డైరీ, ఒక మందుల షాపు,వస్త్ర దుకాణం,ఒక మొబైల్ షాపు,ఆ కాంప్లెక్స్కు ఎదురుగా కొంత దూరంలో రెండు మొబైల్ షాపుల షట్టర్లను గుణపం, సుత్తి సాయంతో షట్టర్ల లాక్లు, తాళం కప్పలు విరగ్గొట్టి చోరీలు చేశారు. గతంలో జరిగిన దొంగతనాలను దృష్టిలో ఉంచుకొని దుకాణాదారులు అప్రమత్తమై కౌంటర్లలో ఎక్కువ మొత్తంలో డబ్బులు ఉంచకపోవడంతో పెద్ద మొత్తంలో డబ్బు దొంగతనానికి గురి కాలేదు. అక్షర మొబైల్స్‌లో రెండు సెల్ ఫోన్లు, 1 ట్యాబ్, గాయత్రి మొబైల్స్‌లో 1 ట్యాబ్, దొడ్ల డైరీలో రూ.6వేలు, శ్యామ్ కిరాణంలో రూ.4వేలు, మేఘన జనరల్ స్టోర్, లేడీస్ కార్నర్లో రూ.45 వేలు దొంగతనం జరిగినట్లు బాధితులు తెలిపారు.ఈ విషయమై పోలీసులకు సమాచారం అందడంతో వారు ఉదయాన్నే చోరీ జరిగిన షాపులను పరిశిలించారు. ఎస్సై హరిప్రసాద్ రెడ్డి సమాచారం మేరకు వనపర్తి నుంచి క్లూస్ ఘటన స్థలానికి వచ్చి వివరాలను సేకరిం చారు.వారు వాడిన పనిము ట్లను ఒక చోట పడేయడంతో వాటిపై వేలిముద్రలను సేకరి ంచారు.అనంతరం వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర్ రావు, కొత్తకోట సీఐ రాంబాబులు ఘటన స్థలాన్ని పరిశీలించారు.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పెబ్బేరు ఎస్సై తెలిపారు.మున్సిపల్ కాంప్లెక్స్‌లోని దుకాణాలలో చోరీ జరిగిన సమయంలో ముగ్గురు లేదా నలుగురు యువకులు తెల్లటి స్కూటీ పై తచ్చాడుతున్నట్లు ఇతర షాపుల వద్ద నున్న సీసీ కెమెరాల్లో రికార్డు కాగా వాటిని ఆధారంగా చూసు కొని కూడా పోలీసులు దర్యాప్తు జరుపు తున్నట్లు తెలుస్తోంది. గతంలో వ్యవసాయ మార్కెట్ దుకా ణాల్లో ఇలాగే అర్ధరాత్రి దొంగలు భారీ ఎత్తున చోరీకి పాల్పడ్డారు. ఇప్పటికీ వాటి ఆచూకీ దొరకలేదు. అప్పట్లో భారీ ఎత్తున నగదు చోరీ జరిగింది.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
గురువారం | ఏప్రిల్ 11, 2024 | www.navatelangana.com

ముస్లిం సోదరులకు కలెక్టర్ రంజాన్ శుభాకాంక్షలు

నవతెలంగాణ - కందనూలు



నాగర్ కర్నూల్ జిల్లా ముస్లిం సోదరులు రంజాన్ పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్,అన్నారు. గురువారం రంజాన్ (ఈద్ ఈద్-ఉల్-ఫితర్)పండగ సందర్భంగా ముస్లిం సోదరులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఇళ్ళల్లో నే ఉండి 30 రోజులపాటు కఠోర ఉపవాసదీక్షలు ఆచరించిన విధంగానే రంజాన్ పర్వదినాన ఈద్గా లో ప్రార్థనలు చేసుకోవాలని సూచించారు. రంజాన్ మాస పవిత్రతతో ప్రతి వ్యక్తి మానసిక పరివర్తన చెంది ప్రేమమూర్తిగా మార్పు చెందుతారని, ఈ మాసంలో ఆధ్యాత్మిక, ఆరాధనతో అనుబంధం మరింత బలపడుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు . సర్వ మానవాళి సమానత్వాన్ని చాటుతూ, దాతృత్వాన్ని అలవరచే రంజాన్ పండుగ వేళ ఇస్లాంను గౌరవించే ప్రతి ఒక్కరి కుటుంబంలో ఆనందం వెల్లి విరియాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-తెలకపల్లి



చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకున్నది. హెడ్ కానిస్టేబుల్ పరుశరాములు అందించిన వివరాల ప్రకారం ఈనెల 7న మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు దగ్గర గుర్తు తెలియని వ్యక్తి స్పృహ తప్పి పడిపోయి ఉండగా గమనించిన గ్రామస్తులు చికిత్స నిమిత్తం 108 కు సమాచారమిచ్చి నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రికి పంపించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ పరుశరాములు తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తి వయసు దాదాపు 45 సంవత్సరాల ఉంటుందని పూర్తి సమాచారం కోసం ప్రయత్నిస్తున్నట్లు వారు తెలిపారు. ఎవరైనా గుర్తిస్తే ఈ క్రింది నెంబర్లకు సమాచారం ఇవ్వాలని వారు కోరారు. 8712657715 ఎస్సై తెలకపల్లి,8812657711 సిఐ నాగర్ కర్నూల్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త


- నేడు జ్యోతిరావు పూలే జయంతి
- 1851లో జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలను స్థాపన

నవ తెలంగాణ-బిజినేపల్లి

జ్యోతిరావు జ్యోతిబా గోవిందరావు పూలే 19వ శతాబ్దపు భారతదేశానికి చెందిన ప్రముఖ సంఘసంస్కర్త మరియు ఆలోచనాపరుడు భారతదేశంలో ఉన్న కుల నిబంధనలకు వ్యతిరేకంగా ఉద్యమానికి నాయకత్వం వహించాడు. అతడు బ్రాహ్మణుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాడు . రైతులు మరియు ఇతర తక్కువ కులాల హక్కుల కోసం పోరాడాడు మహాత్మా జ్యోతి బాపూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకుడు, జీవితాంతం బాలికల విద్య కోసం పోరాడాడు అభాగ్యులైన పిల్లల కోసం అనాథ ఆశ్రమాన్ని ప్రారంభించిన మొదటి హిందూగా ఆయనను విశ్వసిస్తారు.

బాల్యజీవితం: జ్యోతిరావు పూలే గోవిందరావు పూలే 1827లో మహారాష్ట్రలో సతారా జిల్లాలో జన్మించారు. అతని తండ్రి గోవిందరావు పూనాలో కూరగాయల వ్యాపారిగా జ్యోతిరావు పూలే కుటుంబం మాలి కులానికి చెందిన , వారి అసలు బిరుదు గోర్హే మాలను బ్రాహ్మణులు తక్కువ కులం గా పరిగణించారు. సామాజికంగా దూరంగా ఉంచారు జ్యోతిరావు పూలే తండ్రి మేనమామ పూల వ్యాపారం చేసేవారు ఆ నేపథ్యంలోనే ఆ కుటుంబానికి పూలే అనే పేరు వచ్చింది జ్యోతిరావుకు తొమ్మిది నెలల వయసులో ఉన్నప్పుడు తల్లి మరణించింది . జ్యోతిరావు పూలే తెలివైన కుర్రాడు కానీ ఇంట్లో ఆర్థిక పరిస్థితి బాగాలేక చిన్నతనంలో చదువు ఆపేయాల్సి వచ్చింది కుటుంబంలో పనిచేస్తూ తండ్రికి సహాయం చేయడం ప్రారంభించాడు. బాల ప్రాడి జి ప్రతిభను గుర్తించి అతనిని పాఠశాలకు పంపించు అని అతని తండ్రిని ఒప్పించాడు. 1841లో జ్యోతిరావు పూనాలోని స్కాట్ ఇస్ మిషన్స్ హై స్కూల్లో అడ్మిషన్ పొందాడు. 1847లో తన విద్యాభ్యాసం పూర్తి చేశాడు అక్కడ బల్లాల్ గోవన్డే అనే బ్రాహ్మణుని కలిశాడు. అతను తన జీవితాంతం తన సన్నిహితునిగా మిత్రుడుగా ఉన్నాడు. కేవలం 13 సంవత్సరాల వయసులో జ్యోతిరావుకు సావిత్రిబాయితో వివాహం జరిగింది.

సామాజిక ఉద్యమాలు : 1848లో ఒక సంఘటన కుల వివక్షత యొక్క



సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా జ్యోతిబా యొక్క అన్వేషణ రేకెత్తించింది మరియు భారతీయ సమాజంలో ఒక సామాజిక విప్లవాన్ని ప్రేరేపించింది అగ్రవర్ణ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన తన స్నేహితుల్లో ఒకరి వివాహానికి హాజరు కావలసిందిగా జ్యోతిరావుకు ఆహ్వానం అందింది. అయితే పెళ్లిల్లో పెళ్ళికొడుకు బంధువులు జ్యోతిబా పుట్టింటికి వచ్చారని తెలిసిన ఆమెకు అవమానించారు. జ్యోతిరావు వేడుక నుంచి వెళ్లిపోయాడు బలంగా ఉన్న కుల వ్యవస్థ ,సామాజిక ఆంక్షలు సవాలు చేయడానికి తన మనసును మార్చుకున్నాడు. దామస్ పైన్ యొక్క ప్రసిద్ధ పుస్తకం ది రైట్స్ ఆఫ్ మాన్ చదివి జ్యోతిరావు తన ఆలోచన బాగా ప్రభావితం అయ్యాడు. సాంఘిక దురాచాలను ఎదుర్కోవడానికి స్త్రీలు,నిమ్నా కులాలుజ్ఞానోదయం ఒక్కటే పరిష్కారమని ఆయన విశ్వసించారు. మహిళలు మరియు బాలికలకు విద్యాహక్కు కల్పించాలని జ్యోతిబా తపనకు ఆయన భార్య సావిత్రిబాయి పూలే మద్దతు ఇచ్చారు ఆ సమయంలో అక్షరాస్తులు అయిన కొంతమంది మహిళలను సావిత్రిబాయికి ఆమె భర్త జ్యోతిరావు పూలే ద్వారా చదవడం రాయడం నేర్పించాడు.

1851లో జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలను స్థాపించి పాఠశాలలోని బాలికలకు చదవడం రాయడం నేర్పాలని తన భార్యను కోరాడు ఇలా మరో రెండు పాఠశాలను ఏర్పాటు చేసి బాలికలకు విద్యకు పునాది వేయడం జరిగింది ముఖ్యంగా మహార్లు మరియు మాంగ్ ల కోసం ఒక పాఠశాలను ప్రారంభించాడు వితంతువుల పరిస్థితిని చూసి వారికి ఆశ్రమాన్ని స్థాపించాడు అదేవిధంగా వితంతు పునర్వివాహం ఆలోచనను సమర్థించారు ఈ కాలంలో బాల్యవివాహాలు అధికంగా ఉండేవి ఈ వివాహాలు చిన్నపిల్లలను పెద్ద పురుషులకు ఇచ్చి వివాహం చేసేవారు దీనిని ఆయన వ్యతిరేకించిన మొట్టమొదటి వ్యక్తిగా చెప్పవచ్చు.

కుల వివక్ష నిర్మూలన :జ్యోతిరావు సనాతన బ్రాహ్మణులు మరియు ఇతర అగ్రవర్ణాలపై దాడి చేసిన వారిని కపటవాదులుగా అభివర్ణించారు అగ్రవర్ణధీరత్వానికి వ్యతిరేకంగా ప్రభావితం చేశాడు. 1873లో సత్యశోధక్ సమాజ్ స్థాపించారు సమానత్వాన్ని ప్రోత్సహించి సంస్కరణను పునర్ నిర్మించారు హిందువులు పవిత్ర గ్రంథమైన వేదాలను జ్యోతిరావు తీవ్రంగా ఖండించారు. సత్యశోధకు సమాజ్ యొక్క ముఖ్య ఉద్దేశం సమాజాన్ని కుల వివక్షత నుండి కలుషితం చేయడం బ్రాహ్మణులు కలిగించే కలంకాలనుండి అణగారిన అట్టడుగుఉన్న కులాలను ప్రజలను విముక్తి చేయడం దీని ముఖ్య ఉద్దేశం అని ఆయన తెలియజేశారు.

మరణం : జ్యోతిరావు పూలే తన జీవితం అంతా బ్రాహ్మణుల దోపిడీ నుండి అంటరాని వారిని విముక్తి కోసం అంకితం చేశారు సామాజిక కార్యకర్తగా సంస్కరణ కార్యకర్తగా కాకుండా వ్యాపారవేత్తగా కాంట్రాక్టర్ గా 1876 నుండి 1883 మధ్య పూనా మున్సిపల్ కమిషనర్ గా పనిచేశారు 1888లో పక్షవాతానికి గురై 28 నవంబర్ 1890లో గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే మరణించడం జరిగింది.

మహిళల హక్కుల కోసం ఉద్యమించిన గొప్ప యోధురాలు విమల రణధీవే

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు



నవతెలంగాణ కందనూలు

మహిళల హక్కుల కోసం సామాజికంగా రాజకీయంగా వారి హక్కులపై పోరాట నడిపిన గొప్ప యోధురాలు విమల రణదీవే అని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు అన్నారు. ఆమె జయంతి సందర్భంగా ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశంలో అనేక ఉద్యమాలకు అనేక పోరాటాలకు రూపకల్పన చేసి హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధురాలని, ఈ ఏప్రిల్ మాసంలో గొప్ప త్యాగమూర్తులు జన్మించిన రోజని ఆయన అన్నారు సామాజిక వారోత్సవాలలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో విమల రణదీవే జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని ఆయన అన్నారు. విమల రణదీవే 1963 లో ఆమె జన్మిం చారు. భర్త సహకారంతో అనేక సామాజిక ఉద్యమాలు నిర్వహించి మహిళల కోసం అనేక ఉద్యమాలు నడిపిన చరిత్ర విమల రణ దివే నని ఈమె తెలుగు కవియిత్రి విమోచన పత్రిక సంపాదకులు వీటన్నింటిలో ఆమె తన యొక్క వానిని వినిపించి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పైన అనేక కవితలు రాసి వాటిని సమాజంలో విడుదల చేసి అనేకమందికి మార్గదర్శకురాలుగా నిలిచిందని ఆయన అన్నారు ఆమె అడుగుజాడల్లో ఆమె పోరాట స్ఫూర్తిని మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు వర్ధన్ పర్వతాలు, జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య ,జిల్లా కోశాధికారి గుంపల్లి అశోక్ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాలస్వామి, వెంకటయ్య, కృష్ణయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి అండగా అనిల్ రెడ్డి..

- కాంగ్రెస్ మండల నాయకులు



నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అండగా నిలుస్తున్నారని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. బుధవారం ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేటకు చెందిన కప్పేర లక్ష్మయ్య(45) అనారోగ్యంతో మృతి చెందారు. ఊరుకొండపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తిరుమని రవీందర్ గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి రూ.5వేలు, తిరుమని రవీందర్ గౌడ్ తన వంతు సాయంగా 3వేలు మొత్తం రూ.8000/- కాంగ్రెస్ నాయకుల ద్వారా మృతుడి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల అందజేత




నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో ఉగాది పండుగ సందర్భంగా బుధవారం ట్రాక్టర్స్ రివర్స్ గేర్ పోటీలను జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ లు ప్రారంభించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. మొదటి బహుమతి గెలుపొందిన రమేష్ కు 3000 రూపాయలు, రెండో బహుమతి గెలుపొందిన వంశీకి 2,000, మూడో బహుమతి గెలుపొందిన మదిలేటికి వెయ్యి రూపాయల నగదును జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ లు అందజేశారు. అనంతరం వీరిని ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు శాలువా వాళ్ళతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య, దస్తగిరి, అవగారి లక్ష్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తగిలి కృష్ణయ్య, శ్యాం రావు, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలలో బాలత్రిపుర సుందరి ..

నవతెలంగాణ - ఊరుకొండ

ఊర్కొండ మండల పరిధిలోని బొమ్మరాజు పల్లి గ్రామ శివారు కొండపై వెలసిన శ్రీ లక్ష్మి చెన్న కేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్. బాలత్రిపుర సుందరి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు ఆమెను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు రాజేష్, పల్లె తిరుపతి, బిజెపి సీనియర్ నాయకులు చిన్న, వాటం ఆంజనేయులు, లాలు యాదవ్, శివ, ముత్యాల గౌడ్ పాల్గొన్నారు.



ప్రతి నివాస ప్రాంతానికి తాగు నీటి సరఫరా జరిగేలా కార్యచరణ

- అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతుల పనులు,
- వేసవికాలంలో జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి,
- నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధర పై కోనుగోలు,
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్



నవ తెలంగాణ కందనూలు

త్రాగునీటి సరఫరా, ధాన్యం కొనుగోలు, పాఠశాల మౌలిక వసతుల కల్పన, వేసవికాలంలో జాగ్రత్తలు, పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి వేసవి త్రాగునీటి సరఫరా ప్రణాళిక,ధాన్యం కొనుగోలు, పాఠశాల మౌలిక వసతుల కల్పనపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ , అదనపు కలెక్టర్లు, కుమార్ దీపక్ ,సీత రామ రావు ,జిల్లా అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాలొగొన్న జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ , మాట్లాడుతూ జిల్లా లో తీసుకొన్న చర్యల పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , కి వివరించినారు. జిల్లాలోని 20 మండలాల 461 గ్రామ పంచా యతీలు, నాలుగు మున్సిపల్ పట్టణాలలో నీటి కొరతను గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకు ంటున్నామని తెలిపారు. అంతే కాకుండా ఆయా చోట్ల నీటి సరఫరాకు ఆటంకాలు ఏర్పడ కుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నామన్నారు. అవసరమైన చోట బోరు మోటార్లు, హ్యాండ్ పంపులు, ఇతర తాగునీటి వనరులకు మరమ్మతు పనులు జరిపిస్తున్నామని అన్నారు. వివిధ కారణాల వల్ల నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిన నివాస ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందిస్తున్నామన్నారు. స్థానికంగా వనరులు అందు బాటులో లేని నివాస ప్రాంతాలకు నీటి సరఫరాకై వ్యవసాయ బోరుబావులను అద్దెకు తీసుకోవడం జరిగిందని వివరించారు. జిల్లా వ్యాప్తంగా నీటి సరఫరా సజావుగానే జరుగు తోం దన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే, తక్షణమే స్పందించి చర్యలు చేపట్టేవిధంగా అధి కారులను, క్షేత్ర స్థాయిలో సిబ్బందిని సన్నద్ధం చేశామని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకుని రావడం, అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదుల మైనర్ మేజర్ మరమ్మత్తులు తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం కల్పన వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారుల కు అదేసాలు జారీ చేశామన్నారు. పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పనకు ప్రతి మండలంలో పనుల పర్యవేక్షణకు ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ నియ మించాలని , క్షేత్రస్థాయిలో మరో సారి పాఠశాలలను తనిఖీ చేసి పక్కగా ప్రతిపాదనలు రూపొందించాలనిడిఈఓ కి ప్రతి మండల స్థాయిలో పాఠశాల మౌలిక వసతుల కల్పన పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ,ఎంపీడీవో , పాఠశాల నిర్వహణ కమిటీ లో ఉన్న స్వశక్తి మహిళా సంఘాల తో వర్క్ షాప్ ఏర్పాటు చేయాలని తెలిపినారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ అంశంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తాగునీటి సరఫరా ,టెంట్లు వంటి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లావ్యాప్తంగా అన్ని వసతులతో 199 కొనుగోలు కేంద్రా లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఒక లక్ష 10 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు అంచనా వేయడం జరిగిందని, దీనికి అవసరం నిమిత్తం 27 లక్షల 50వేల గన్ని బ్యాగులు జిల్లాలో 23 లక్షల 72 వేల 500 గన్ని బ్యాగులు అందు బాటులో ఉన్నాయని తెలిపారు. రైతులకుఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే సీతారామారావు, డిఎంహెచ్వో సుధాకర్ లాల్, డీఈఓ గోవిందరాజులు, డీఎస్ఓ స్వామి కుమార్, డి ఎం సివిల్ సప్లై బాలరాజ్, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, డిపిఓ కృష్ణ, మార్కెటింగ్ అధికారిని బాలమణి, మిషన్ భగీరథ ఈఈలు శ్రీధర్ రావు సుధాకర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల పై రాజకీయ వేధింపుల ఆపాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్



నవతెలంగాణ- కందనూలు

ఆశ వర్కర్లపై గ్రామాలలో రాజకీయ వేధింపులు ఆపాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ అన్నారు బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో డిఎంహెచ్వో సుధాకర్ లాల్ కి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం మారిన తర్వాత గ్రామాలలో ఆశ వర్కర్లపై రాజకీయ వేధింపులు పెరిగాయని దానితో ఆశ వర్కర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతూ ప్రభుత్వానికి అవసరమైన నివేదికలు అందిస్తూ సంక్షేమం కోసం పాటుపడుతున్న ఆశ వర్కర్లపై రాజకీయ నాయకులు వేధింపులకు పాల్పడడం దుర్మార్గమన్నారు. దానిని సాగుగా తీసుకొని అధికారులు కూడా వెంట వెంటనే వారిపై శాఖపరమైన చర్యలకు పాల్పడుతున్నారన్నారు. గ్రామాలలో రాజకీయ నాయకుల వేధింపులు ఆగకపోతే భవిష్యత్ పోరాటాలకు ప్రభుత్వంపై సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పర్వతాలు అశోక్ ఉన్నారు

నేడు ఈద్-ఉల్-ఫితర్



నవతెలంగాణ- కందనూలు

ముస్లింల పవిత్ర రంజాన్ మాసం బుధవారం సాయంత్రం నెలవంక కనిపించడంతో ముగిసింది. గురువారం రంజాన్ పండుగ ఉంటుందని ఈదుల్ ఫితర్ ప్రత్యేక నమాజ్ కోసం ఈద్గా ల వద్ద ఏర్పాట్లు జరుగుతున్నాయని ముస్లిం మత పెద్దలు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డు నగల ఈద్గా వద్ద మునిసిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటులో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎండ వేడిని తట్టుకునే విధంగా పెండాల్స్, షామియానాలు ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా నాగర్ కర్నూల్ మండల పరిధిలోని కుమ్మెర, తూడుకుర్తి, పెద్దాపూర్ తదితర గ్రామాలలో సైతం ఈద్గాలను ముస్తాబు చేస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఈద్గా వద్ద గురువారం ఉదయం 9 గంటలకు ప్రత్యేక నమాజ్ ఉంటుంది. వేసేయ్ ప్రభావం వల్ల ఉదయం 9 గంటల లోపే ఈద్గాల వద్ద ప్రత్యేక నమాజుల కోసం నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. నమాజ్ కోసం వచ్చే భక్తులు వేసవి తాపం దృష్టిలో పెట్టుకొని సమయపాలన పాటించాలని కోరుతున్నారు.

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు


వెల్దండలో..

నవతెలంగాణ - ఊరుకొండ

ఊర్కొండ మండల పరిధిలోని మాధారం గ్రామంలో ముస్లిం సోదరులకు రంజాన్ మాసం పురస్క రించుకుని మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాధారం ముస్లిం సోదరులు, పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు బుధవారం జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ దండు నరసింహాలు రంజాన్ పండుగ పురస్కరించుకొని ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులకు అతి పవిత్రమైన మాసం రంజాన్ మాసం అని వారు అతి పవిత్రంగా నెల రోజులపాటు ఉపవాస దీక్షలు చేసి రంజాన్ పండుగను అతి పవిత్రంగా చేసుకుంటారని, భారతదేశం లౌకిక రాజ్యాన్ని స్వాతంత్రం రాకముందు నుంచి ముస్లిం సోదరులు హిందువులు కలసి ఒకరికొకరు షాది ముబారక్ తెలుపుతూ దేశ సమైక్యతను చాటుతారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య, ఎంపీటీసీ శశికళ శివశంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తగిలి కృష్ణయ్య, వార్డు సభ్యులు ఎల్లయ్య శ్రీనివాస్ రెడ్డి అవగారి లక్ష్మయ్య, అశోక్ రెడ్డి, ముస్లిం సోదరులు సుల్తాన్, బాబు బసిరుద్దీన్, డబల్ రొట్టె బాబ, ఖాదర్ భాష, కాజా, మరికల్ కాజా, భాషఉ మియాపాల్గొన్నారు.

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం గ్రామ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ , మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సంజీవ్ యాదవ్ , జంగయ్య యాదవ్, అలీ, నిర్వాహకులు రవీందర్ రావు,శ్రీనివాస్‌యాదవ్,మహమూద్అలీ, వెంకటయ్య, బషీర్, నజీర్,షఫీ,సద్దాం,దస్తగిరి, రాజు ,రామస్వామి, శివరాణి,లక్షమమ్మవెంకటయ్య , మల్లేష్ , జంగయ్య తదితరులు పాల్గొన్నారు.


పెద్దకొత్తపల్లిలో..

మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ని కలిసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్..





నవ తెలంగాణ- వెల్దండ

నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బుధవారం కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ను ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. పార్లమెంటు ఎన్నికలలో కల్వకుర్తి నియోజకవర్గం లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న నాకు భారీ మెజారిటీ వచ్చే విధంగా పార్టీ కార్యకర్తలను సన్నద్ధం చేయాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను కోరారు. కల్వకుర్తి నియోజకవర్గం లో బీఆర్ఎస్ పార్టీ కి అత్యధిక మెజారిటీ అందించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు హామీ ఇస్తూ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. గెలుపే లక్ష్యంగా కలిసి కట్టుగా పని చేద్దామని వారి రూరల్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ బీఎస్పి కల్వకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ కొమ్ము శ్రీనివాస్ యాదవ్ , శ్రీనివాస్ రావు ఉన్నారు.

జ్యోతిబాపూలే జయంతిని నిర్వహించాలి

నవ తెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రకటన విడుదల చేస్తూ రేపు మహాత్మ జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమాన్ని అన్ని గ్రామాలలో మండల కేంద్రాలలో పట్టణ కేంద్రాలలో జిల్లా కేంద్రంలో జయంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని బీసీ శ్రేణులకు జాతీయ బీసీ సంఘం నాయకులు ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్ నాగర్ కర్నూలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ పిలుపునిచ్చారు జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమాన్ని ప్రతి బీసీ ప్రజాప్రతినిధులు బీసీ నాయకులు బీసీ ప్రజలు ప్రత్యేకంగా నిర్వహించి బీసీ వాదాన్ని బలపరిచి బీసీల చత్తా చాటాలన్నారు. బీసీలే ఈ రాజకీయ వ్యవస్థకు అసలైన సూత్రధారులున్నారు. ఏ పార్టీ గెలవాలన్న ఏ పార్టీ ఓడాలన్నా బీసీల చైతన్యమే అత్యంత ప్రాముఖ్యం అన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనఖి

ఊట్కూర్:మండల కేంద్రమైన ఊట్కూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ను జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిని డాక్టర్ శైలజ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె డాక్టర్ వైద్య సిబ్బందితో మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ఏ విధంగా జరుగుతున్నన్నారు.వ్యాక్సిన్ నిలువ సరిగా చేస్తున్నారా లేదా టీకాల ను ఉప కేంద్రాల వారు తీసుకొని వెళ్లారా లేదా అని ప్రశ్నించి సమాచారం తెలుసుకున్నారు. ప్రతిదీ రికార్డు రూపంలో నమోదు జరుగుతున్నదా లేదా అనేది వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ భవాని డాక్టర్ శ్రీలత ఆరోగ్య విస్తరణ అధికారి విజయ్ కుమార్ , స్టాఫ్ నర్సులు నాగమ్మ, రాజశ్రీ ,ఫార్మసిస్ట్ కృష్ణయ్య తదితరులు ఉన్నారు

అంబలి కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ - మరికల్

మండల కేంద్రంలో తీలేర్ దగ్గర బుధవారం వేసవిలో అంబలి కేంద్రాలు, చలివేంద్రాలు బాటసారులకు, ప్రయాణికులకు బాసటగా నిరుస్తాయని నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు కే.ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. తీలేరు స్టేజ్ దగ్గర మాజీ ఎమ్మెల్యే వీరారెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. తీలేరు స్టేజి వద్ద గత 40 సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం వేసవికాలంలో అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బాటసారులు, ప్రయాణికులు, ప్రజలు ఉచితంగా ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచి రేవతమ్మ, ఎంపీటీసీ సునీత, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిమ్మారెడ్డి, వెంకట్ రెడ్డి, పటేల్ శివరాములు, శ్రీను ఆంజనేయులు, కుర్మన్న గౌడ్, బజారప్ప, ప్రభాకర్, సలీం, వెంకటేష్, అనిల్, రామచంద్రయ్య, మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు వినతమ్మ, బెలగంది వీరన్న, గొల్ల రాజు, జంగిడి రవికుమార్, టైసన్ రఘు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి భూసేకరణ బాధితులకు న్యాయం చేయాలి



నారాయణపేట టౌన్ :నారాయణపేట మండల పరిధిలోని అప్పక్ పల్లి గ్రామ శివారులో నిర్మిస్తున్నా ప్రభుత్వ జిల్లా వైద్య కళాశాల మరియు ఆసుపత్రికి భూములు ఇచ్చిన రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం న్యాయం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ డిమాండ్ చేశారు. బుధవారం నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ఏవో నర్సింగ రావుకు భూబాధితులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. జిల్లా మెడికల్ కాలేజీ మరియు జిల్లా హాస్పిటల్ నిర్మాణ కోసం 32 ఎకరాల వ్యవసాయ భూమిని మూడు సంవత్సరాలకిందట జాజాపూర్ గ్రామముకు చెందిన 15 మంది రైతులు భూమిని ఇచ్చారు. సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ బాధితులకు నయా పైసా కూడా పరిహారం ప్రభుత్వం ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ విలువైన భూములను ప్రభుత్వానికి అందజేసిన రైతులకు న్యాయం చేయాలని కోరారు. భూములు కోల్పోయిన రైతులు దామోధర్ గౌడ్, బాలకిష్టయ్యగౌడ్,అనిల్ గౌడ్,అమ్మనోళ్ల కనకప్ప, భారతమ్మ, ఖర్మతుల్లా,అల్లంపాషా,చాకలి వెంకటప్ప, సాయిలు ఉన్నారు.

రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే




గట్టు : మండలం గొర్లఖాన్ దొడ్డీ గ్రామంలో శ్రీ తిక్కదాత స్వామి బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రథోత్సవానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు గ్రామ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్ కుమార్ గట్టు మండల సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి పెద్దపల్లి అజయ్ మాజీ ఎంపిటిసి మహ్మద్ ఆంజనేయులు గౌడ్, వెంకటన్న గౌడ్ నారాయణ సింగల్విన్ డైరెక్టర్ సుధాకర్ గౌడ్, గవ్వ తిమ్మప్ప నర్సింలు కటిక శంకర్ గ్రామ సీనియర్ నాయకులు పెద్ద రాములు గౌడ్ టిఆర్ఎస్ యూత్ సభ్యులు పాల్గొన్నారు

పోలీస్ తనిఖీల్లో రూ.2,14,500 సీజ్



జోగులాంబ గద్వాల:లోక్ సభ ఎన్నికల కోడ్ లో బాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలో, సరి హద్దు చెక్ పోస్టు లలో పోలీస్ అధికారులు చేపడు తున్న వాహన తనిఖీలలో భాగం గా ఏలాంటి రశీదు లేని రూ. 2,14, 500 పోలీస్ అధికారులు సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటికి అప్పగించినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు.కేటి దొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో ని నందిన్నే చెక్ పోస్టు దగ్గర తనిఖీ చేయగ ఒక వాహనం లో ఏలాంటి రశీదు లేని 60,000/- రూపాయలు, రాజోలి సుంకేసుల చెక్ పోస్ట్ దగ్గర 1,00,000/- రూపాయలను, గట్టు పోలీస్ స్టేషన్ పరిధిలో చేసిన వాహన తనిఖీల్లో 54,500/- (మొత్తం 2,14,500/- రూపాయలు)గుర్తించి సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి పోలీస్ అధికారులు అప్పగించినట్లు ఎస్పీ గారు తెలిపారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఎవరైన 50 వేల రూపాయల కొద్దీ ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు ,పత్రాలు వాటి వివరాలు వెంట తీసుకెళ్ళాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

నేడు జ్యోతిరావు పూలే జయంతి



నర్వ:జ్యోతిబా పూలే అని పిలవబడే జ్యోతిరావు పులే 1827 సంవత్సరం ఏప్రిల్ 11వ తేదీన మహారాష్ట్ర లోని సతారా జిల్లాలో జన్మించారు. ఆయన తండ్రి కూరగాయలు అమ్మి కుటుంబాన్ని పోషించేవారు.అనంతరం పూల వ్యాపారం చేసి డబ్బు సంపాదించడం వల్ల వారి ఇంటి పేరు పూలే గా మార్పు చెందింది. చిన్న వయస్సు నుంచే జ్యోతిరావు పూలేకు పుస్తక పఠనం అంటే ఆసక్తి ఎక్కువ. పూలే బాల్యంలోనే మానవ హక్కుల ప్రాథమిక సూత్రాలపై జ్ఞానాన్ని సంపాదించారు. 13 ఏళ్ల వయస్సులో జ్యోతి రావు పూలేకు 9 సంవత్సరాల సావిత్రితో వివాహం జరిగింది.పూలే 1848 ఆగ స్టు నెలలో బాలికల కోసం ప్రత్యేక పాఠశాలను స్థాపించారు.పాఠశాలలో అన్ని కులాలకు ప్రవేశం కల్పించడంతో బోధించటానికి ఉపాధ్యాయులు ఎవరూ ముందుకు రాలేదు.చివరకు పూలే అతని భార్య సావిత్రి పిల్లలకు పాఠాలు బోధి ంచారు. **మక్తల్:**సామాజిక తత్వవేత్త, ఉద్యమకా రుడు స్త్రీ విద్య మార్గదర్శకుడు,ప్రజలచే మహాత్మా బిరుదు లికించుకున్నా మహాత్మజ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నేడు ఉదయం ఎనిమిది గంటల ముప్పై నిమిషాలకు జయంతి నిర్వహణ కార్యక్ర మం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వ ర్యంలో స్థానిక మక్తల్ కేంద్రంలో అంబేద్కర్ నగర్ లోని అంబేద్కర్ భవన్ దగ్గర నిర్వహించడం జరుగును కావున ప్రజలు వివిధ సంఘాల భాద్యులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు.

ఈద్గలు, మసీద్‌ల వద్ద పోలీసు బందోబస్తు



నారాయణపేట టౌన్ :నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్పీ యోగేష్ గౌతమ్ బువ్వమ్మ గుట్ట ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు జిల్లాలోని ముస్లిం సోదరి, సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.జిల్లాలో ఈద్గలు, మసీద్‌ల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్స్, పెట్రోలింగ్, పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలందరు సోదర భావంతో తమ పండగలు సుఖ సంతోషాలతో, కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పీ తెలిపారు.సామాజిక మధ్యమాలు అయిన ఫేస్ బుక్, వాట్సప్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ మొదలగు వాటిలో ఒకరిని కించపరిచే విధంగా పోస్టులు చేయరాదని, ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా పోస్టులు పెట్టరాదు అని ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియా పై పోలీసు వారి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైన అనుచిత పోస్టులు పెడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎన్.లింగయ్య, సిఐ లు శివ శంకర్, రామ్ లాల్, ఎస్సై వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికతో తాగునీటి సరఫరా చేపట్టాలి : ప్రధాన కార్యదర్శి శాంత కుమారి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

పక్కా ప్రణాళికతో త్రాగునీటి సరఫరా చేపట్టాలనీ, ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళిక, ధాన్యం కొనుగోలు, పాఠశాలల్లో మౌళిక వసతుల ఏర్పాటుపై, వడదెబ్బ తగలకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్, అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ముసలి వెంకటేశ్వర్లుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, వేసవికాలం పూర్తి చేసుకొని వర్షాలు పడే వరకు త్రాగునీటి సరఫరా అంశంపై అప్రమత్తంగా ఉండాలని, క్షేత్ర స్థాయిలో త్రాగునీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. త్రాగునీటి సంబంధించి ప్రజలు ఎక్కడ ఆందోళనలు చేయాల్సిన అవసరం లేకుండా చూసుకోవాలని సీఎస్ తెలిపారు. వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని, ఇటీవల సామాజిక మాధ్యమాల్లో, వార్తా పత్రికలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందుల గురించి వచ్చిన అంశాలను, వాటికి గల కారణాలు, ఆ సమస్యలను పరిష్కరించిన తీరు వివరాలను సీఎస్ అడిగి తెలుసు కున్నారు.త్రాగునీటి సరఫరాకు సంబంధించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకమైన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, క్షేత్ర స్థాయిలో వచ్చే ఇబ్బందులను పరిష్కరించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పట్టణాలలో ఏర్పడిన నూతన కాలనీలలో త్రాగునీటి సరఫరా పై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని, పట్టణాలలో గ్రామాలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని సిఎస్ పేర్కొన్నారు. రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గుర్తించి వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని, త్రాగునీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షించాలని సీఎస్ పేర్కొన్నారు.వానాకాలం 2023-24 కు సంబంధించి సీ.ఎం.ఆర్. రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తి స్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని, సి.ఎం.ఆర్. రా రైస్ డెలివరీ పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు.

యాసంగి ధాన్యం కొనుగోలు అంశాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధర పై పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలు అంశంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే త్వరితగతిన సంబంధిత రైతుకు చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలకు కనీస మౌళిక సదుపాయాల ఏర్పాటు పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. త్రాగునీటి సౌకర్యం, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకుని రావడం, అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదుల మైనర్ మేజర్ మరమ్మత్తులు తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం కల్పన వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స సత్వరమే అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, ఉపాధి హామీ పనులను ఉదయం పూట నిర్వహించాలని, ఉపాధి హామీ పనుల నిర్వహణ సమయంలో కార్మికులకు అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు . వేసవి ఎండ తీవ్రత దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, అత్యవసరం ఉంటేనే ప్రజలు బయటకు రావాలని, బయటకు వస్తే అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, వడ దెబ్బకు గురైన వ్యక్తులకు వెంటనే అవసరమైన ప్రథమ చికిత్స చేసి సమీప ఆసుపత్రికి తీసుకుని వెళ్లాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించామని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేందుకు హమాలీలను, రవాణా వ్యవస్థను సిద్ధం చేసుకున్నామని అన్నారు. జిల్లాలో త్రాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వడదెబ్బ నియంత్రణకు పాటించాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేస్తున్నట్లు తెలియజేశారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఏంత్రా గ్రిడ్ ఈఈ లు శ్రీధర్ రెడ్డి, భీమేశ్వరరావు, జడ్పీ సీఈఓ కాంతమ్మ, డిపిఓ వెంకటరెడ్డి, జిల్లా వైద్యాధికారి శశికళ, జిల్లా విద్యాధికారి ఇందిర, జిల్లా మేనేజర్ విమల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పత్తి విత్తనాల పట్టివేత : ఎస్పీ



నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై ఉక్కు పాదం: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ : నారాయణపేట మండల పరిధిలోని సింగారం గ్రామంలో భారీగా నకిలీ పత్తి విత్తనాలను పక్కా సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించి 8.85 క్వింటాళ్ళ నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నారు. వాటి విలువ దాదాపు 8,85,000 రూ. ఉన్నట్లు ఎస్పి ఎగేష్ గౌతమ్ బుధవారము విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నకిలీ పత్తి విత్తనాలు అమ్మే వారి పై పిడి యాక్ట్ కేసులు నమోదు చేయబడతాయని ఎస్పి హెచ్చరించారు.నకిలీ విత్తనాలు అమ్మేవారి పట్ల రైతుల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ అన్నారు. నారాయణపేట జిల్లాలో నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు అమ్మే వారిపై ఉక్కు పాదం మోపుతామని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ యోగేష్ గౌతమ్ ఏర్పాటు చేసిన పత్రికా సమావేశం లో వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు నారాయణపేట మండలం సింగారం గ్రామంలో పూజారి మల్లప్ప ఇంట్లో దాదాపు 16 బ్యాగులలో ఎనిమిది క్వింటాళ్ల నకిలీ హెచ్ టి కాటన్ విత్తనాలను టాస్క్ ఫోర్స్ పోలీసులు, లోకల్ పోలీసులు, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి భారీగా నకిలీ పత్తి విత్తనాలు పట్టు కున్నారు. ఇవి కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లా గుర్మత్కల్ తాలూకా మల్లాపూర్ గ్రామానికి చెందిన జాజాపురం నరసప్ప అనే వ్యక్తి నకిలీ పత్తి విత్తనాలను రైచూర్ లోనీ శక్తి నగర్ కు చెందిన బ్రహ్మయ్య కాటన్ మిల్ వద్ద తక్కువ రేటుకు దాదాపు 9 క్వింటాళ్ల విత్తనాలను కొనుగోలు చేసి బొలెరో ఆటోలో తీసుకువచ్చి సింగారం గ్రామంలో తన మామ పూజారి మల్లప్ప ఇంట్లో నిల్వ చేయడం జరిగింది. అందులో నుండి ఒక క్వింటల్ నకిలీ పత్తి విత్తనాలను ఉట్కూరు మండలం నిడుగుర్తికి చెందిన కురువ బుగ్గప్పకు అమ్మినాడు నిన్న సాయంత్రం ఇట్టి విత్తనాలను నరసప్ప వేరే వ్యక్తులతో అమ్మడానికి ఇంటి వద్ద ఉండగా సంయుక్త దాడిలో నకిలీ పత్తి విత్తనాలు పట్టుకోవడం జరిగింది. ఆ తర్వాత నిడుగుర్తి గ్రామానికి వెళ్లి కురువ బుగ్గప్ప వద్ద నుండి దాదాపు 85 కిలోల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకోని నేరస్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం నకిలీ విత్తనాలు 8 క్వింటాళ్ల 85 కిలోలు వాటి విలువ 8,85,000 రూపాయలు ఉంటుందని ఎస్పీ తెలిపారు. నకిలీ విత్తనాలను పట్టుకోవడంలో బాగా పనిచేసిన పోలీసు, అగ్రికల్చర్ అధికారులను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఆరుగాలం కష్టపడి వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్న రైతులకు నకిలీ విత్తనాలు అమ్మే వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. ఇలాంటి కేసులలో రిపీట్ గా కేసులు నమోదు ఐతే అలాంటి వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. రైతులు కూడా విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తగా విచారించాలని లైసెన్స్ కలిగిన వ్యాపారుల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి రసీదులు తప్పకుండా తీసుకోవాలని, వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎవరైనా నకిలీ విత్తనాలు సరఫరా చేసిన, విక్రయిస్తున్నట్లు తెలిస్తే జిల్లా పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీకోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ లింగయ్య, సీఐలు శివ శంకర్, రామ్ లాల్, ఎస్సై వెంకటేశ్వర్లు, అగ్రికల్చర్ అధికారి శరత్ చంద్ర తది తరులు పాల్గొన్నారు.

వంశీచంద్ రెడ్డిని గెలిపించండి : ఎమ్మెల్యే



మక్తల్ :మక్తల్ ద్వారక ఫంక్షన్ హాల్ లో నేడు మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి గారి ఆధ్వర్యంలో మక్తల్ పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి గారు, మాజీ పార్లమెంటు సభ్యులు మరియు పార్లమెంట్ ఇన్చార్జి జితేందర్ రెడ్డి హాజరైయ్యారు.పార్లమెంటు అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో మక్తల్,అసెంబ్లీ స్థానంలో సొంత పార్టీ అభ్యర్థికి వెన్నుపోటు పొడిచి తన తమ్ముడు బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి గెలుపునకు మద్దతు ఇచ్చారని ఆయన ఆరోపించారు. అదేవిధంగా గద్వాలలో బీసీ ముద్దుబిడ్డ కాంగ్రెస్ అభ్యర్థి సరితమ్మ ఓటమిని జీర్ణించుకోలేక సొంత పార్టీ అభ్యర్థి వాల్మీకి బోయ శివారెడ్డికి వెన్నుపోటు పొడిచి తన అల్లుడు బిఆర్ఎస్ అభ్యర్థి కృష్ణ మోహన్ రెడ్డికి మద్దతు ఇచ్చారని అన్నారు.డీకే అరుణ ఏ పార్టీలో ఉన్నా ఆ పార్టీకి వెన్నుపోటు పొడవడం ఆమె నైజం అని అన్నారు ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు.అలాంటి వ్యక్తికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికల్లో తనను తాను లోకల్ అభ్యర్థిగా ప్రకటించుకుంటున్న డీకే అరుణ పానగల్ జడ్పిటిసిగా పోటీ చేసిన సమయంలో ఆమె ఎక్కడి లోకల్ అని ప్రశ్నించారు. ఆనాడు గుర్తుకురాని లోకల్ ఈరోజు ఎలా గుర్తుకొస్తుందని ఆయన నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై డీకే అరుణ చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. గద్వాల నియోజకవర్గంలో ఎవరిని అడిగినా డీకే అరుణను దొరసాని అంటారని తాను కూడా దొరసాని అంటానని ఆయన అన్నారు. పచ్చి రాక్షస రాజకీయాలు నడుపుతున్న డీకే అరుణకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని, అందుకు కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పనిచేసి మక్తల్ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో తనను ఎంపిగా గెలిపించాలని వంశీచంద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ కే.వనజమ్మ,ఆంజనేయులు గౌడ్, మిథున్ రెడ్డి మాజీ జెడ్పిటిసి జి.లక్ష్మారెడ్డి, నాయకులు గడ్డంపల్లి హనుమంతు, బోయ రవికుమార్ బి గణేష్ కుమార్, పాల్గొన్నారు

దిష్టిబొమ్మలాగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్

నవ తెలంగాణ నారాయణపేట టౌన్ ఏ:-

నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా గత (బిఆర్ఎస్) ప్రభుత్వం 8 ం 2 కోట్ల రూపాయలతో 10 సెటర్లు, 102 ఓపెన్ స్మాల్ దుకాణాలు నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను 10 - 6 - 2021న నాటి (నేటి మాజీ మంత్రి) మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆగ మేఘాల మీద శంకుస్థాపన చేశారు. రోడ్డు విస్తరణ చేసిన కారణంగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చిరు వ్యాపారులకు, కూరగాయలు రోజు అమ్ముకునే వారికోసం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను 24 - 1 - 2023 న కేటీఆర్ ప్రారంభించారు. ఈ మార్కెట్ చాలా అద్భుతంగా ఉందని నాటి సీఎం (నేటి మాజీ సీఎం) కెసిఆర్ పేట మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డిని అభినందించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ఎంతో గర్వంగా చెప్పుకున్నారు. కానీ ప్రస్తుతం అది మూతపడి నారాయణపేట జిల్లా దిష్టిబొమ్మ మాదిరిగా ఉన్నది. మున్సిపల్ అధికారులు మరియు పాలకవర్గం వారు చిరు వ్యాపారస్తులకు, రోజువారి కూరగాయలు అమ్ముకునే వారికి ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో వ్యాపారాలు కొనసాగించాలని ఎన్నిసార్లు హెచ్చరికలు జారీ చేసినను, చిరు వ్యాపారస్తులు కూరగాయలు అమ్ముకునే వారు అక్కడికి మేము వెళ్లలేమని అక్కడ వ్యాపారాలు సాగడం లేదని మున్సిపల్ అధికారులకు పాలకవర్గానికి ఎన్నోసార్లు మొరపెట్టుకున్నారు. మున్సిపల్ అధికారులు బలవంతంగా రైతు బజార్లో కూరగాయలు అమ్ముకునే రోజువారి వ్యాపారస్తులను రోడ్లపై చిరు వ్యాపారస్తులను బెదిరించినను కూరగాయలు, చిరు వ్యాపారస్తుల పండ్లను మున్సిపల్ సిబ్బంది తమ యొక్క వాహనాల్లో తరలించినను కూడా చెక్కు చెదరని ధైర్యంతో బీస్మించుకుని అక్కడే వ్యాపారులు కొనసాగిస్తున్నారు. ఒకరోజు మున్సిపల్ కమిషనర్ సునీత వారి సిబ్బందితో వచ్చి మున్సిపల్ వాహనంపై కూరగాయలను పారవేస్తుండగా పట్టణ సీనియర్ రాష్ట్ర బిజెపి నాయకులు నాగురావ్ నామాజీ దృష్టికి ఈ విషయం వెళ్ళగా ఆయన బిజెపి నాయకులతో కలిసి రైతు బజార్ కు వచ్చి కూరగాయలు అమ్ముకునే వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాగరావు నామాజీ మాట్లాడుతు మున్సిపల్ కమిషనర్ సునీత ను ప్రశ్నిస్తూ ఎవర్ని సంప్రదించి అక్కడ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించారని అక్కడ కూరగాయల వ్యాపారము, చిరు వ్యాపారాలు జరగడంలేదని వారు మొరపెట్టుకుంటున్న పట్టించుకోవడంలేదని వారికి నష్టం జరుగుతుందని తెలిపిన కూడా ఎందుకు మీరు బలవంతంగా వాహనాలలో తరలిస్తున్నారని ప్రశ్నించారు. నాడు నాగురావు నామాజీ నిలదీయడంతో మున్సిపల్ కమిషనర్ సునీత మరియు సిబ్బంది అక్కనుండి జారుకున్నారు. అందరూ చిరు వ్యాపారులు కూరగాయలు అమ్ముకునేవారు సంతోషం వ్యక్తం చేశారు. నాటినుండి నేటి వరకు కూరగాయలు రైతు బజార్లో వ్యాపారం చేయుచున్నారు. చిరు వ్యాపారస్తులు తమ వ్యాపారాలను మునిపటి మాదిరిగా కొనసాగిస్తున్నారు. కోట్లు ఖర్చుపెట్టి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించి ఏమీ లాభం అని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజల సొమ్ము వృథా చేశారని అది ప్రస్తుతం నారాయణపేట దిష్టిబొమ్మ మాదిరిగా ఉందని ప్రజలు అంటున్నారు. ఏది ఏమైనా ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, మునిసిపల్ అధికారులు చొరవ తీసుకొని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ప్రారంభించాలని పట్టణ ప్రజలు కోరుచున్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ బదులు మొత్తం సెటర్లు నిర్మించి ఉంటే మున్సిపల్ కార్యాలయానికి ప్రభుత్వానికి ఆదాయం చేకూరేదని ప్రజలు అంటున్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ ను వివరణ అడుగుదామని ఫోన్ చేసినను ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

తాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం చూపిన కలెక్టర్



ఊట్కూర్ : ఉట్కూర్ మండలంలోని ఎడవెల్లి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని నారాయణ పేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామ పంచాయితీ కార్యాలయంలో మిషన్ భగీరథ అధికారులు, గ్రామ పెద్దలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు తమ గ్రామంలో బోర్లల్లో నీళ్ల ఇంకిపోతున్నాయని, నీటి సమస్య తీవ్రమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని కలెక్టర్ కు విన్నవించారు. వీటికి స్ప%శీ%దించిన కలెక్టర్ గ్రామ చెరువు వద్ద రెండు రోజుల్లో కొత్తగా బోరు వేయించీ ఆ నీటిని గ్రామంలోని ఓ హెచ్ ఆర్ ట్యాంక్ కు పంపింగ్ చేసి ఇంటింటికి నీటిని సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. అయితే గ్రామంలో కొంత మంది మోటార్లు పెట్టి నీటిని పట్టుకుంటున్నారని, దానివల్ల మిగతా నివాసాల కు నీటి సరఫరా జరగడం లేదని, ఇకపై మోటార్లు పెట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇదిలాఉండగా తమ గ్రామంలో నెలకొన్న నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, కాచ్ వార్ గ్రామం వద్ద ఒక సంప్ హౌస్ ను నిర్మించి, అక్కడి నుంచి మిషన్ భగీరథ నీటిని గ్రామానికి సరఫరా చేయాలని గ్రామ పెద్దలు జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ విషయంపై కలెక్టర్ మిషన్ భగీరథ అధికారులతో అక్కడికక్కడే చర్చించి వారం రోజుల్లో సంప్ హౌస్ ను నిర్మించి అక్కడి నుంచి గ్రామానికి మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. సంప్ హౌస్ నిర్మించే వరకు చెరువు వద్ద కొత్త బోరు డ్రిల్లింగ్ చేసి ఆ నీటిని గ్రామ ప్రజలకు సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కాచ్ వార్ వద్ద సంప్ ను నిర్మించాలని ప్రతిపాదించిన స్థలాన్ని మిషన్ భగీరథ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉట్కూర్ ఎంపీడీఓ, తహశీల్దార్, మిషన్ భగీరథ అధికారులు గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

దాడి చేసిన నిందితులకు జైలు శిక్ష

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఆర్టిసి బస్ కండక్టర్ పై దాడి చేసిన కేసులో ఇద్దరు నిందితులకు రెండు సంవత్సరాల జైలు శిక్ష ఒక్కరికి రూ.500 చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించిన ఆలంపూర్ జైఎఫ్‌సిఎమ్ కోర్టు ఇంఛార్జి జడ్జీ ఉదయ్ నాయక్ విధులలో లో ఉన్న ఆర్ టి సి బస్ కండక్టర్ విధులను ఆటంక పరచడమే కాకుండ దాడి చేసిన కేసులో ఇద్దరు నిందితులకు రెండు సంవత్సరాల జైలు శిక్ష , మరియు ఒక్కొక్కరికీ రూ.500 జరిమానా విధిస్తూ ఆలంపూర్ జైఎఫ్‌సిఎమ్ కోర్టు ఇంచార్జి జడ్జి డి.ఉదయ్ నాయక్ బుధవారం తీర్పును వెల్లడించారు.

కేసు వివరాలు ఇలా ఉన్నాయి

గద్వాల్ ఆర్ టి సి డిపో లో కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్న బి .కృష్ణయ్య 15.03.2015 నాడు సాయంత్రము తాను విధులు నిర్వహిస్తున్న ఆర్ టి సి బస్ నం టి ఎస్ 062 O 0158 నందు ఆలంపూర్ నుండి కర్నూల్ కు వెళుతుండగా మాంటిస్సోరి స్కూల్ దగ్గర ఇద్దరు వ్యక్తులు మద్యం త్రాగి బస్ ఎక్కి డోర్ దగ్గర నిలబడి బస్సు ఎక్కే ప్రయాణికులపై ఉమ్మివేయడం, కావాలని వారిని త్రొకడం చేస్తుండగా అలా ఎందుకు చేస్తున్నారు అని తాను అడుగగా తమను చేతులతో మెడ పైన, బుజాల పైన కొట్టారని అప్పుడు బస్ లో ఉన్న ప్రయాణికులు సర్ది చెప్పడం తో తరవాత బస్ కర్నూల్ బస్ స్టాండ్ కు చేరిందని తరవాత తిరిగి వస్తుండగా ఇమామ్ పూర్ గ్రామం దగ్గర బస్ ఎక్కగా వారిని టికెట్ అడుగగా మమ్మల్నే టిక్కెట్ అడుగుతావా అంటు మళ్లీ పై ఇద్దరు దాడి చేశారని వారిని విచారించగా వారు 1. చాకలి శ్రీనివాసులు, 2. పి.గోపీ, కృష్ణ లుగా తెలిసిందని కావున తమ విధులకు ఆటంక పరుస్తూ తమ పై దాడి చేసిన ఇద్దరి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆలంపూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు ఇవ్వగా అప్పటి ఎస్సై పర్వతాలు కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కేసు ఇన్వెస్టిగేషన్ అధికారి అప్పటి ఎస్సై పర్వతాలు, ప్రస్తుత ఎస్సై నాగరాజు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్తీక్ రాజుని, కోర్టు డ్యూటీ పోలీస్ అధికారి బాషాను జిల్లా ఎస్పీఅభినందించారు.

పెద్ద పొర్లలో ఫుడ్ పైజన్ తో అవ్వ స్థత

నవ తెలంగాణ ఊట్కూర్

ఫుడ్ పైజన్ తో అవ్వస్థత గురైన సంఘటన మండల పరిధిలోని పెద్ద పొర్ల గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన సమాచారం ప్రకారం ఈ విధ ంగా ఉన్నాయి. మండల పరిధిలోని పెద్ద పొర్ల గ్రామంలో శివప్ప శ్యామలమ్మ కుటుంబానికి చెందిన రజిత సునీత చంద్రశేఖర్ రామలింగం ఆనంద్, సుజాత అంకిత ఏడు మంది చిన్నారులు రాత్రి పచ్చిపులుసుతో భోజనం చేసి నిద్రపోయారు. కొద్దిసేపటికే వాంతులు విరోచనాలు కావడంతో జిల్లా కేంద్రమైన నారాయణపేట ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఇంకా పూర్తి సమాచారం తెలియాలి.